క్లుప్తంగా

రేపు గోశాల ప్రారంభం

కాశినాయన : మండలంలోని ఓబుళాపురం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో శుక్రవారం స్వామివివేకానంద 162వ జయంతి సందర్భంగా ఉదయం 9 గంటలకు దాతల సహకారంతో నిర్మించిన గోశాలను అచలానంద ఆశ్రమ పీఠాధిపతి నీరజానంద స్వామి చేతులమీదుగా ప్రారంభిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి తెలిపారు. అదే రోజు వరికుంట్ల ఎస్సీ కాలనీ వాసులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు రైతులతో సమావేశం

రాజుపాళెం : వేంపల్లె నుండి చాగలమర్రి వరకు వెళ్లే జాతీయ రహదారి -1440 కి భూములు కోల్పోయే రైతులతో జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు గురువారం సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఇందిరారాణి ఒక ప్రకటనలో తెలిపారు. రాజుపాళెంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని, భూములు కోల్పోయే రైతులంతా తప్పకుండా హాజరు కావాలని తహసీల్దార్ కోరారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ



ఆసుపత్రులో వృద్ధుడి వేలి ముద్రలు తీసుకుంటున్న వలంటీరు కీర్తి

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లెకు చెందిన వృద్ధుడు నల్లమల్ల రామయ్య అనారోగ్యంతో ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వలంటీరు కీర్తి రామయ్యకు ఆసుపత్రికి వెళ్లి పింఛన్ రూ.3వేలు అందజేసింది. వలంటీరు సేవా భావం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు సోషల్ఆడిట్పై ప్రజావేదిక

గోపవరం : ఉపాధి హామీ పథకం ద్వారా 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో చేపట్టిన రూ.2 కోట్ల పనులకు 18వ విడత సోషల్ఆడిట్ నిర్వహించినట్లు ఏపీఓ విజయమ్మ తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులను సోషల్ ఆడిట్ సిబ్బంది పరిశీలించి గ్రామసభలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ ఆడిట్పై మండల అభివృద్ధి కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు ప్రజావేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డ్వామా పీడీ యదుభూషణ్రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. సోషల్ఆడిట్పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఏపీఓ కోరారు.

మళ్లీ జగనే సీఎం



వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రొద్దుటూరు : రానున్న ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ జగనే ముఖ్యమంత్రి అవుతారని వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 41వ వార్డు 44వ సచివాలయం వద్ద బుధవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామిశెట్టి బాబు, వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద మాట్లాడారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్సీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామ సుబ్బమ్మ, అనిల్, కమాల్ బాషా, కోఆప్షన్ మెంబర్ మల్లికార్జున ప్రసాద్ యాదవ్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ పోసా భాస్కర్, సంజీవ్ యాదవ్, మున్సిపల్ ఏసీపీ మునిరత్నం పాల్గొన్నారు.

పాలాభిషేకం

రాజుపాళెం : ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ను రూ.3వేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిణి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏరువపాలెం గ్రామంలో బుధవారం సీఎం చిత్రపటానికి పింఛన్దారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ పెన్షన్కానుకను పంపిణీ చేశారు.

ఘనంగా ఉరుసు

చాపాడు : ఖాదర్పల్లెలో బుధవారం రాత్రి పెనుగొండ బాబా పక్రుద్దీన్ ఉరుసు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాబా సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య, ఎంపీడీఓ శ్రీధర్నాయుడు, మాజీ జెడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, సర్పంచ్ షమీమ్బాను, ఉప సర్పంచ్ మాబుసాబ్, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

సేవే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



స్థల యజమానికి రూ.5 లక్షలు ఇస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

ప్రొద్దుటూరు : సేవ చేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రాచమల్లు వారి రాజన్న భోజన శాలలో మండల పరిధిలోని చెన్నమరాజుపల్లెలో చర్చి నిర్మాణానికి అవసరమైన 4 సెంట్ల స్థలం కోసం గ్రామానికి చెందిన వైఎస్సార్కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.5లక్షలు విరాళాన్ని అందించారు. ఎమ్మెల్యే రాచమల్లు చేతుల మీదుగా స్థల యజమాని సుందరానికి ఈ డబ్బును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి తన సొంత నిధులు రూ.20లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. త్వరలో చర్చి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, నశ్యం శ్రీనివాసులు, భాస్కర్, రవి, వెంకటసుబ్బయ్య, హాజరయ్య, లాజర్, వైఎస్సార్సీపీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రూ.5లక్షలు ఎల్ఓసీ మంజూరు

పట్టణంలోని బాలాజీ నగర్కు చెందిన అక్బర్కు రూ.5లక్షలు విలువైన ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి బుధవారం అందించారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ తనకు లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేయించాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చేరానన్నారు. మొత్తం రూ.12లక్షలు అవుతుందని చెప్పడంతో మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాను ఎమ్మెల్యేని ఆశ్రయించానన్నారు. ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారం రోజుల్లోనే రూ.5లక్షలు ఎల్ఓసీ మంజూరు చేయించారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లుకు, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైనేజీ కాలువ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు సంబంధించిన శావలి అపార్ట్మెంట్ వద్ద నుంచి టూటౌన్ బైపాస్ రోడ్డు వరకు డ్రైనేజీ కాలువలను నిర్మించేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. కాలనీకి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని, వెంటనే వీధి లైట్లు వేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ఆయిల్ మిల్లు ఖాజా, వార్డు కౌన్సిలర్ జిలాని బాషా, ఇతర కౌన్సిలర్లు ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కమాల్బాష, సత్య, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు సురేష్, ఆర్టిస్టు అంజన్ కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన దివ్యాంగులందరికీ బ్యాటరీ ట్రై సైకిళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 20 మంది దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల విలువైన 20 బ్యాటరీ ట్రై సైకిళ్లను బుధవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ విడతల వారిగా అర్హులను ఎంపిక చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నామన్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేశామని, అర్హతగల వారు తనను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్రెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, వైఎస్సార్సీపీ నాయకులు ఎద్దుల రాయపురెడ్డి, గుమ్మళ్లపద్మ, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

• కల్యాణం.. కమనీయం



ప్రత్యేక అలంకరణలో గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరుడు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. గణపతి, నవగ్రహ, రుద్రహోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. సాయంత్రం గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవోపేతంగా కల్యాణోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ శంకర బాలాజీ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



మండల స్థాయి విజేతగా నిలిచిన చింతలచెరువు జట్టును అభినందిస్తున్న నాయకులు



చాపాడు : అన్నవరంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీధర్నాయుడు



దువ్వూరులో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్ కోగటం వీరారెడ్డి

బద్వేలు అర్బన్ : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని వైఎస్సార్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని బయనపల్లె గ్రామంలో క్రికెట్ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అనంతరాజుపురం, రాజుపాలెం, చింతలచెరువు జట్లు తలపడగా చింతలచెరువు పంచాయతీ జట్టు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 47 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ క్రీడా సంబరాలు క్రీడాకారులకు గొప్ప అవకాశమని అన్నారు. అలాగే క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలని కోరారు. కార్యక్రమంలో చింతలచెరువు పంచాయతీ సర్పంచ్ వేణు, ఉప సర్పంచ్ రవికుమార్, పంచాయతీ సెక్రటరీ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు

పోరుమామిళ్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రాకు క్రికెట్ పోటీల్లో బుధవారం పీఆర్ అండ్ ఆర్డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి ఆట ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మన రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, ఆటల్లో క్రీడాకారుల భాగస్వామ్యం పెంచేందుకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారన్నారు.

చాపాడులో..

చాపాడు : మండలంలోని అన్నవరం గ్రామంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి క్రికెట్ పోటీలను మండల అభివృద్ధి అధికారి శ్రీధర్నాయుడు ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో గెలుపొందిన క్రికెట్ జట్లకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ గెలుపొందిన జట్లు నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

క్రికెట్ పోటీలలో ఎనిమిది జట్లు తలపడగా నాలుగు జట్లు గెలుపొందాయి. పల్లవోలు-బద్రిపల్లె, చాపాడు-అయ్యవారిపల్లె, చియ్యపాడు-లక్ష్మీపేట, వెదురూరు-పల్లవోలు జట్ల తలపడగా పల్లవోలు, చాపాడు, లక్ష్మీపేట జట్లు గెలువగా, పల్లవోలు, వెదురూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో వెదురూరు గెలిచినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పీరయ్య, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరులో..

దువ్వూరు : మండలంలో ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గ్రామస్థాయిలో గెలిచిన జట్లు మండల స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం చింతకుంట గ్రామంలో నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ కోగటం వీరారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్బాషా ప్రారంభించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలంటే క్రీడలు అవసరమని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఖాదర్బాషా, వైసీపీ నాయకులు లోమడ శేఖర్రెడ్డి, అంగడి రహీం, బి.మహబూబ్బాషా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడలు గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి చేరుకోవడం చాలా సంతోషమని ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం బి.మఠంలోని తెలుగుగంగ కాలనీలోని క్రీడా మైదానంలో మండల స్థాయి పోటీలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడు ఉన్నత స్థితికి వెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ 11, 12 రెండు రోజులు మండల స్థాయి క్రీడలను జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన కార్యవర్గ సభ్యుడు ఆవుల దస్తగిరినాయుడు, గ్రామ సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లే



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల: సంక్షేమ వారధులు వలంటీర్లేనని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ వ్యవస్థ అమల్లోకి తెచ్చారని, అదే సమయంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని బుధవారం సభాభవనంలో నిర్వహించిన పోరుమామిళ్ల వలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడవలసిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి రూ. 3 వేలు పెన్సన్ నిధులు విడుదల చేశారని, ఈ విషయం లబ్ధిదారులకు స్పష్టం చేయాలన్నారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్ వలంటీర్ల ప్రాధాన్యత చెపుతూ వలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీడీఓ వరప్రసాదరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ హైమావతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీకృష్ణాలయంలో శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం మహిళలకు నిర్వహించిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఐ హైమావతి యాదవ్, డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రథమ బహుమతి సుమలత, ద్వితీయ బహుమతి రామతులసి, తృతీయ బహుమతి ఈశ్వరి గెలుపొందారు. పాల్గొన్న వారందరికి కన్సోలేషన్ బహుమతిని అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గండి ఆంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బరాయుడు, శ్రీనివాసులు యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 512ను రద్దు చేయాలని వినతి

చాపాడు : ఏపీ ప్రభుత్వం 2023లో రాష్ట్ర ప్రజలకు, రైతులకు న్యాయ విభాగంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని ఏపీ రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ రమణ డిమాండ్ చేశారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఏపీ రైతు సంఘం నాయకులు తహసీల్దారు యామినికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన అంగన్వాడీల ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్మా చట్టానికి భయపడే ప్రసక్తే లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు.

నేడు వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై సమావేశం

బ్రహ్మంగారిమఠం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురువారం ఉదయం 9 గంటలకు రేకలకుంట ఉన్నతపాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు మల్లేపల్లె ఉన్నతపాఠశాల్లో సమావేశాలు ఉంటాయని ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిలుగా ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డిలు హాజరు అవుతున్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్లు అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జార్జికారొనేషన్ క్లబ్లో ఏపీటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిషన్ను ఏర్పాటు చేసినా కమిషన్ ఇంత వరకు బాధ్యతలు చేపట్టలేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి మునివర్ధన్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

కలసపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బూత్ కన్వీనర్లకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో బూత్కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో సంక్షేమం, రూ.8 వేల కోట్లతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్రెడ్డి నిధులు విడుదల చేశారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీని గెలిపించి జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్రెడ్డి, పులివీరారెడ్డి, సింగరయ్య, బూత్కన్వీనర్లు పాల్గొన్నారు.

ముమ్మరంగా పైపులైను పనులు



పైపులైను పనులను పరిశీలిస్తున్న రమణారెడ్డి, భాస్కర్రెడ్డి

కాశినాయన : మండలంలోని తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా గంగనపల్లె నుంచి వరికుంట్ల చెరువుకు నీరు అందించే పైపులైను పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఈ నెల 2వ తేదీన ఎంపీ వైఎస్అవినాష్రెడ్డి పనులను ప్రారంభించారు. 45 రోజుల్లో పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లను సూచించారు. ఈ నేపథ్యంలోనే దాదాపు 8 కిలోమీటర్లు పైపులైను పనులు చేయాల్సి ఉండగా ఇప్పటికే నాలుగు కిలోమీటర్ల వరకు కాలువను తవ్వి పైపులైను పనులు ప్రారంభించారు. ఈ నెల చివరి నాటికి 8 కిలోమీటర్లు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం మార్కెట్ యార్డు మాజీ వైస్చైర్మన్ కె.రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు భాస్కర్రెడ్డి పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్తో మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్లు ఖాజా

ప్రొద్దుటూరు : స్థానిక 27వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్లు ఖాజా పరిశీలించారు. వార్డులో సావిటి దగ్గర నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ పనులను వారు పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో రూ.100 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కౌన్సిల్ సభ్యులు సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇన్చార్జి కసిరెడ్డి మహేశ్వరరెడ్డి, కాంట్రాక్టర్ మదన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత



జగనన్న ఆరోగ్య సురక్షలో మందుల కిట్ పంపిణీ చేస్తున్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి

బద్వేలు అర్బన్ : ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రవిబాబు పేర్కొన్నారు. బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా కోటవీధి అర్బన్ హెల్త్ సెంటర్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రూ.2500 విలువ చేసే వివిధ రకాల రక్తపరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ వినయ్కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ జరీనా, ఫిజియోథెరపి వైద్యులు విక్టర్మనోహర్, అప్తాల్మిక్ ఆఫీసర్లు హుస్సేనయ్య, ఉస్మాన్బాష, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కులో మొక్కల పెంపకం



సబ్ డీఎఫ్ఓ దివాకర్కు చెక్కును అందచేస్తున్న డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : రాజీవ్గాంధీ నేషనల్ పార్కులో ఆహ్లాదకర వాతావరణం కోసం మొక్కలను పెంచుతున్నట్లు సబ్ డీఎఫ్ఓ దివాకర్ తెలిపారు. ఎర్రగుంట్ల రోడ్డులోని ఎకోపార్కులో ఎకో టూరిజం ఇన్సియేటివ్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డి ఆర్థిక సహకారంతో మొక్కలు నాటారు. సుమారు 500పైగా మొక్కలను వాకింగ్ ట్రాక్లో ఇటీవల నాటారు. మొక్కలతో పాటు వాటి సంరక్షణకు అయ్యే ఖర్చు నిమిత్తం ఇటీవల డాక్టర్ శ్రీనాథ్రెడ్డి రూ.80 వేల చెక్కును డీఎఫ్ఓకు అందచేశారు. అయితే మొక్కలకు నీరందించేందుకు ఏర్పాటు చేసిన డ్రిప్కు మరింత అదనపు ఖర్చు కావడంతో బుధవారం రూ. 28,500 చెక్కును డాక్టర్ శ్రీనాథ్రెడ్డి సబ్ డీఎఫ్ఓకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ హేమాంజలి, ఇన్చార్జి డీఆర్ఓ రవీంద్ర పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు



స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్రెడ్డి

బద్వేలు అర్బన్ : వైఎస్సార్ కాంగ్రెస్పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన గాజులపల్లి కేశవరెడ్డిని బుధవారం మున్సిపల్ చైర్మన్తో పాటు పలువురు పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు కార్యక్రమాల విజయవంతం కోసం, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న కేశవరెడ్డి పనితీరును పార్టీ అధిష్టానం గుర్తించి పదవి కట్టబెట్టడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, కౌన్సిలర్ దుద్దుకూరు సత్యం, వార్డు ఇన్చార్జి చెన్నకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తుమ్మలపెంటసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.